
# వాస్తవం
డెయిలీ. కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
గురువారం 21.05.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి (కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది.

# కుల గణనకు ఓకే

## సీజేఐ ధర్మాసనం కీలక తీర్పు



- వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం కొట్టివేత
- సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి
- కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయం
- ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదు
- వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉంది

న్యూఢిల్లీ, మే 20: కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు.సంక్షేమ పథకాల అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది.జనగణన నుంచి కులగణనను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చీ, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.

## కొత్త పార్టీ అనేది

చనిపోయిన తర్వాత కూడా బీజేపీ జెండా కప్పాలని కోరుకునే కార్యకర్తలు తమ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు. తాను కూడా కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తనన్నారు. తన కన్న కొడుకుని కూడా విచారణకు సహకరించాలని స్వయంగా పోలీసులకు అప్పగించానని ప్రస్తావించారు. చట్టం ముందు అందరూ సమానమనే భావనతోనే వ్యవహరించానని తెలిపారు. కొత్త పార్టీ వస్తుందనేది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు.

# తప్పుడు ప్రచారం

## నేను కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తను

- బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారు
- కన్న కొడుకుని కూడా విచారణకు సహకరించాలని స్వయంగా పోలీసులకు అప్పగించా
- చట్టం ముందు అందరూ సమానమనే భావనతోనే వ్యవహరించా
- కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేశాం

గడీల రాజకీయాలను బద్దలు కొట్టాం

- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

బీజేపీ కార్యకర్తల కమిట్‌మెంట్, క్రమశిక్షణపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారని స్పష్టం చేశారు. బీజేపీలో పనిచేసే ప్రతి కార్యకర్త శిక్షణ తీసుకుని పనిచేస్తారని తెలిపారు.



వివరాలు 2లో

# మండుతున్న ఎండలు


## సీఎం రేవంత్ రెడ్డి సూచనలు

హైదరాబాద్: తెలంగాణలో ఎండల తీవ్రతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తమయ్యారు. ఎండల దృష్ట్యా ప్రభుత్వ యంత్రాంగాన్ని, రాష్ట్ర ప్రజలను ఆయన అలర్ట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాలకు వాతావరణ శాఖ ప్రత్యేక హెచ్చరికలు కూడా జారీ చేసింది. ఈ మేరకు కలెక్టర్లకు దిశానిర్దేశం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సీఎం రేవంత్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు, విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆజ్ఞాపించారు. అలాగే ఆస్పత్రుల్లో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వడదెబ్బ బాధితులకు వెంటనే మెరుగైన చికిత్స అందించాలని సూచిం చారు. మరోవైపు పట్టణాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయా లన్నారు సీఎం. మధ్యాహ్నం వేళ ప్రయాణాలు తగ్గించాలని రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.



## వరంగల్ జంట హత్యల కేసు..

# నిందితునికి మరణ శిక్ష



వివరాలు 2లో

# నాటకీయతే.. నాయకత్వం కాదు..

## మోదీపై రాహుల్ గాంధీ ఫైర్..

## రాహుల్‌పై మండిపడ్డ బీజేపీ

ప్రధాని మోదీ లక్ష్యంగా లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్ గాంధీ విమర్శలు చేశారు. ఇటలీ పర్యటనలో ఉన్న మోదీ.. అక్కడి ప్రధాని జార్జియా మెలోనితో మెలోడి చాక్లెట్లతో రీల్ చేయడాన్ని రాహుల్ గాంధీ తప్పుబట్టారు. మోదీది నాటకాలే అని, అది నాయకత్వం కాదని విమర్శించారు. ఇటలీలో మోదీ.. మెలోనికి చాక్లెట్లు గిఫ్టుగా అందించిన సంగతి తెలిసిందే. దీనిపై సోషల్ మీడియా వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. మోదీ, బీజేపీ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.దేశం ఆర్థిక సంక్షోభంలో ఉంటే ప్రధాని మోదీ ఇటలీ వెళ్లి మెలోడి చాక్లెట్లు ఇస్తున్నారని రాహుల్ విమర్శించారు. "దేశాన్ని ఆర్థిక సంక్షోభం చుట్టుముడుతోంది. కానీ, ప్రధాని మోదీ ఇటలీలో టాఫీలు పంచుతున్నారు. దేశంలో యువత, మహిళలు, రైతులు, చిరు వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. వాళ్లు ఏడుస్తుంటే ప్రధాని మోదీ మాత్రం విదేశాల్లో నవ్వుతున్నారు. రీల్స్ చేస్తున్నారు. బీజేపీ నేతలు ఇది చూసి చప్పట్లు కొడుతున్నారు. ఇది నాయకత్వం కాదు. నాటకం" అని రాహుల్ విమర్శించారు. అంతకు ముందు తన లోక్‌సభ నియోజకవర్గమైన రాయ్‌బరేలిలో జరిగిన ఒక సభలో రాహుల్ మాట్లాడుతూ..



ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలను ద్రోహులుగా అభివర్ణించారు.అయితే, రాహుల్ గాంధీ విమ ర్శలపై బీజేపీ మండిపడింది. బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ మానసిక స్థిరత్వం కోల్పోతున్నారని విమర్శించారు. మోదీపై, అమిత్ షా పై విమర్శలు చేసినందుకు రాహుల్ గాంధీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ వ్యాఖ్యలు నియంత మనస్తత్వానికి నిదర్శనం అన్నారు. ఎన్నికల్లో వరుసగా కాంగ్రెస్ పార్టీ ఓడిపోతుండటంపై రాహుల్ నిరాశ, నిస్పృహలో ఉన్నారని



నబిన్ అన్నారు. ప్రధాని మోదీని విమర్శించడమంటే 140 కోట్ల దేశ ప్రజల్ని అవమానించినట్లే అని నబిన్ అభిప్రాయపడ్డారు.

వాస్తవం



### కొత్త పార్టీ అనేది

# తప్పుడు ప్రచారం

## నేను కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తను

చనిపోయిన తర్వాత కూడా బీజేపీ జెండా కప్పాలని కోరుకునే కార్యకర్తలు తమ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు. తాను కూడా కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తనన్నారు. తన కన్న కొడుకుని కూడా విచారణకు సహకరించాలని స్వయంగా పోలీసులకు అప్పగించానని ప్రస్తావించారు. చట్టం ముందు అందరూ సమానమనే భావనతోనే వ్యవహరించానని తెలిపారు. కొత్త పార్టీ వస్తుందనేది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు.

- బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారు
- కన్న కొడుకుని కూడా విచారణకు సహకరించాలని స్వయంగా పోలీసులకు అప్పగించా
- చట్టం ముందు అందరూ సమానమనే భావనతోనే వ్యవహరించా
- కేసీఆర్ కుటుంబ పాలనను అంతం చేశాం

గడీల రాజకీయాలను బద్దలు కొట్టాం

- కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్

బీజేపీ కార్యకర్తల కమిట్‌మెంట్, క్రమశిక్షణపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారని స్పష్టం చేశారు. బీజేపీలో పనిచేసే ప్రతి కార్యకర్త శిక్షణ తీసుకుని పనిచేస్తారని తెలిపారు.



**హైదరాబాద్, మే 20 :** బీజేపీ కార్యకర్తల కమిట్‌మెంట్, క్రమశిక్షణపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తారని స్పష్టం చేశారు. బీజేపీలో పనిచేసే ప్రతి కార్యకర్త శిక్షణ తీసుకుని పనిచేస్తారని తెలిపారు. కమిట్‌మెంట్‌తో పార్టీ కోసం అంకితభావంతో కష్టపడతారన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. చనిపోయిన తర్వాత కూడా బీజేపీ జెండా కప్పాలని కోరుకునే కార్యకర్తలు తమ పార్టీలో ఉన్నారని పేర్కొన్నారు. తాను కూడా కమిట్‌మెంట్ ఉన్న కార్యకర్తనన్నారు. తన కన్న కొడుకుని కూడా విచారణకు సహకరించాలని స్వయంగా పోలీసులకు అప్పగించానని ప్రస్తావించారు. చట్టం ముందు అందరూ సమానమనే భావనతోనే వ్యవహరించానని తెలిపారు. కొత్త పార్టీ వస్తుందనేది తప్పుడు ప్రచారమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌పై బండి సంజయ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఫామ్‌హౌస్‌లో కూర్చొని కేసీఆర్ ఏమైనా మాట్లాడొచ్చుని.. కానీ తెలంగాణ ప్రజలు కుటుంబ పాలనను తిరస్కరించారని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి, కుటుంబ పాలనను తామే అంతం చేశామని అన్నారు. ఆయన కుటుంబ పాలన, గడీల రాజకీయాలను బద్దలు కొట్టామని అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు బీజేపీ నిరంతరం పోరాడుతోందని బండి సంజయ్ స్పష్టం చేశారు. బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతాల కోసం పనిచేస్తారని, వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని తేల్చిచెప్పారు. తమ పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని బండి సంజయ్ కొనియాడారు.

### వరంగల్ జంట హత్యల కేసు..

# నిందితునికి మరణ శిక్ష

**వరంగల్ మే 20:** ప్రేమించి పెళ్లి చేసుకున్న తన భార్యను, మాయమాటలతో తనకు కాకుండా చేస్తున్నారన్న పగతో, భార్య తల్లిదండ్రులను నరికి చంపిన నేరస్తునికి మరణశిక్ష విధిస్తూ వరంగల్ జిల్లా మొదటి అదనపు జిల్లా జడ్జి జె.మైత్రేయి బుధవారం సంచలన తీర్పు వెలువరించారు. మృతుడు బానోత్ శ్రీను తల్లి బానోతు వీరమ్మ ఫిర్యాదు ప్రకారం వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం 16 చింతల తండాకు చెందిన తన మనవరాలు దీపిక హనుమకొండలోని పింగళి కళాశాలలో చదువుకునేది. ఈ క్రమంలో తమ సమీప గ్రామమైన గుండెంగ గ్రామానికి చెందిన మేకల నాగరాజు అలియాస్ బన్నీ ప్రేమ పేరుతో ఆమెకు దగ్గరయ్యాడు. ఆటో నడుపుకునే నిందితుని మాటలు నమ్మిన దీపిక ఆ తర్వాత ఎవరికి తెలియకుండా ప్రేమ వివాహం చేసుకున్నట్లు తెలిసింది.కొద్ది రోజుల్లోనే నాగరాజు ప్రవర్తన నచ్చక దీపిక తన తల్లిదండ్రుల వద్దకు చేరుకుని అక్కడే స్థిరపడిపోయింది. అప్పటినుండి దీపికపై , ఆమె కుటుంబ సభ్యులపై పగ పెంచుకొని తనకు తన భార్యను దూరం చేసిన దీపిక తల్లిదండ్రులను, దీపికను, ఇతర కుటుంబ సభ్యులను ఎప్పటికైనా చంపేస్తానని అప్పుడప్పుడు తమ తండాకు వచ్చి నిందితుడు నాగరాజు బెదిరించేవాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నది.అందులో భాగంగా 10 --07- 2024 రోజు అర్ధరాత్రి పొడవాటి కత్తితో మోటార్ సైకిల్ పై తమ తండాకు చేరుకున్న నాగరాజు ఇంటి ముందు పడుకున్న దీపికను,ఆమె తండ్రి శ్రీను,తల్లి సుగుణ, సోదరుడు మదన్ లపై విచక్షణా రహితంగా కత్తితో దాడి చేశాడు, ఈ దాడిలో దీపిక తల్లి అక్కడికక్కడే చనిపోగా ఆసుపత్రికి వెళ్లే మార్గమధ్యంలో దీపిక తండ్రి శ్రీను మృతి చెందాడు. తీవ్ర గాయాలైన దీపిక, మదన్ లను తండావాసులు ఆసుపత్రి కి తరలించి సకాలంలో చికిత్స అందించడంతో వారిరువురూ ప్రాణాలు నిలుపుకున్నారు. ఈ స్వైర విహారంలో నిందితుడు నాగరాజు అడ్డు వచ్చిన తండావాసులను బెదిరిస్తూ పారిపోయి తాను కూడా ఆత్మహత్యకు పాల్పడడం కోసం చేయి కోసుకొని ఆ తర్వాత తన భార్య దీపిక మరణించలేదని విషయం గుర్తుకొచ్చి అక్కడ నుండి పారిపోయి కుటుంబ బంధువుల ఇళ్లలో తలదాచుకోగా పోలీసులకు పట్టుబడ్డాడు అని కేసు దర్యాప్తు ద్వారా తెలిసింది.అత్యంత సంచలనం కలిగించిన ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసు విభాగం నిందితునిపై హత్య, హత్య ప్రయత్నం తదితర క్రిమినల్ కేసులు నమోదు చేయగా, అప్పుటి సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ పర్యవేక్షణలో దర్యాప్తు చేశారు, ఆ తదుపరి బాధ్యతలు చేపట్టిన నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఈ కేసులో పూర్తి సాక్షాదారాలతో నిందితునికి వ్యతిరేకంగా చార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసులో బాధితుల పక్షాన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బృందా దేవి వాదిస్తూ,అత్యంత హేయమైన ఈ హత్యాకాండకు పాల్పడిన నిందితునికి మరణశిక్ష విధించాలని, ఈ శిక్ష నేరస్తుల గుండెల్లో వణుకు పుట్టించాలని న్యాయస్థానాన్ని కోరారు. సాక్ష్యాదారాలు, వాదనలు పరిశీలించిన న్యాయమూర్తి జె.మైత్రేయి నిందితుడు మేకల నాగరాజు నేరపూరిత హత్యాకాండ అత్యంత పాశవికమైనదని, ఇటువంటి నిందితులకు జీవించే హక్కు లేదని, నిందితున్ని మరణించే వరకు మెడకు ఉరివేసి శిక్షణ అమలు పరచాలని తమ తీర్పులో పేర్కొన్నారు.


## బీఎడ్ (B.Ed)

## ఒరిజినల్ మెమో పోయింది

నా యొక్క పేరు EGGIDI RENUKA

FATHER NAME:BEERAIAH

Age:37 years

H.NO:4-1,Gudatipalli-Gouravrlli village,Akkannapet mandal,Siddipet District,Telangana, India

నా యొక్క ED 015373

బీఎడ్ (B Ed) SEP-2014

REF No : 1344

Roll NO:731413701051

Sangamitra College of Education -Husnabad, Siddipet District.

Satavahana University Karimnagar- 505001

ఒరిజినల్ మార్క్స్ మెమో 02- 05-2026 రోజున మా గ్రామంలో వేరొక ఇంటికి మారుతుండగా పోగొట్టుకున్నాను.కావున ఎవరికైనా దొరికితే మా అడ్రస్ లేదా **9542555663** ఫోన్ నంబర్‌కు సమాచారం అందించగలరు.









## జర్నలిస్ట్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్టు హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో కార్మిక దోపిడీ, అక్రమ టెండర్ల స్కామ్

## ఆర్ సి నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్

వాస్తవం : ఎన్టిపీసీ మేడిపల్లి

పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఆర్ఎఫ్ సీఎల్ ఎరువుల కంపెనీలో జరిగే కార్మికుల దోపిడీతో పాటు అక్రమాలు జరుగుతున్నాయని వడ్లకొండ మహేందర్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి నేషనల్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ఆర్ ఎఫ్ సి ఎల్ ఎరువుల కారాగారంలో కార్మికుల దోపిడితోపాటు, అక్రమాలను గోదావరిఖని కార్పొరేషన్ ఏరియాలో బహిర్గతం చేస్తామని,తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై చర్యలు తీసేవరకు వెనక్కి తగ్గేది లేదని మహేందర్ గౌడ్ తెలుపుతూ ఆర్ఎఫ్‌సీఎల్ కంపెనీలో కార్మికుల దోపిడీతో పాటు భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపణలు చేశారు.కంపెనీ ప్రారంభమైన నాటి నుంచి ఉద్యోగాల పేరిట నిరుపేదలను నమ్మించి మోసం చేస్తు న్నారని, ప్రస్తుతం సరిపడా కార్మికులు లేకపోయినా తక్కువ మంది కార్మికులతోనే అధిక పనిభారం మోపుతున్నారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై మేనేజ్‌మెంట్ ఎలాంటి స్పందన చూపడం లేదని విమర్శించారు. కంపెనీలోని డ్రమ్ము లు, స్క్రాప్, పాత మెటీరియల్, ఎలక్ట్రానిక్ మోటార్లు, గ్యాస్ కట్టర్స్, కంట్రోల్ వాల్వ్, పైపులు, కేబుల్స్, నట్‌బోల్ట్స్ వంటి వస్తువులను ఎలాంటి అధికారిక టెండర్లు పిలవకుండా అక్ర మ టెండర్ల ద్వారా ఎగుమతి చేస్తు న్నారని,ఈవ్యవహారంలో అన్ని విభాగాల అధికారుల



సహకారం ఉందని ఆరోపించారు. వీటికి సంబంధించిన ఎలాంటి టెండర్ వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో లేకపోవడం అనుమానాలకు తావి స్తోందన్నారు.స్టోర్స్, పర్చేస్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇన్‌స్ట్రు మెంటేషన్, హెచ్‌ఆర్, సివి ల్, సేఫ్టీ అండ్ ఫైర్, ఫైనాన్స్ విభాగాల అండదండలతో ఈ భారీ స్కామ్ కొనసాగుతోందని పేర్కొన్నారు. అలాగే గత మూడు సంవత్సరాలుగా ఆర్‌టీఐ ద్వారా సమా చారం కోరుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కావాలనే తప్పుడు సమాచారం ఇస్తూ అసలు విషయాలను దాటవేస్తు న్నారని, అక్రమాల ను కప్పిపుచ్చేందుకే ఇలా చేస్తున్నారని ఆరోపించారు. అయితే ప్రతి అంశానికి సంబంధిం చిన పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ అక్రమాలపై అన్ని ఆధారాలను సేకరించి త్వరలోనే ఢిల్లీ విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని, ఆర్ఎఫ్‌సీఎల్‌లో జరుగు తున్న అవినీతిని బహిర్గతం చేస్తామని తెలిపారు.తప్పుడు సమాచారం ఇచ్చి నిజాలను దాచి పెట్టిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని, చివరి వరకు పోరాడి బాధ్యులపై చట్టప రమైన చర్యలు తీసుకునేలా చేస్తానని నేషనల్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మహేందర్ గౌడ్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## బండపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపనలో ఆది శ్రీనివాస్

వాస్తవం : చందుర్తి

గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఆది శ్రీనివాస్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.... గ్రామ పంచాయతీలే దేశానికి పట్టు కొమ్మలని, గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమ



ంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆగని నమ్మకం, తరగని భక్తి

## వేలాలలో 21వ గిరిప్రదక్షిణ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

వాస్తవం : జైపూర్

మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం వేలాల లో కొలువైన గట్టుమల్లన్న స్వామి గుట్ట పై పౌరాణిక సంప్రదాయాన్ని నిలబెడుతూ, ఆరుద్ర నక్షత్ర పుణ్య ఘడియల్లో వేలాల గ్రామంలో 21వ గిరిప్రదక్షిణ కార్యక్రమం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.చిలుకూరి బాలాజీ శివాలయ ప్రధాన అర్చకులు శ్రీ సురేష్ ఆత్మారాం గారి వేద మంత్రాలు, భజన కీర్తనలతో ఉదయాన్నే ప్రారంభమైన ఈ పవిత్ర యాత్రలో వందలాది మంది భక్తులు శివైక్య భావనతో పాల్గొన్నారు. "ఓం నమః శివాయ, హర హర మహాదేవ" నామస్మరణతో గిరి పరిసరాలు దద్దరిల్లాయి.భక్తులందరూ గిరి ప్రదక్షిణ పూర్తి చేసి, గుట్టపై వెలసిన గట్టు మల్లన్న స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ భక్తి పారవశ్యంలో మునిగితేలారు.ప్రతి ఆరుద్ర నక్షత్రం రోజున ఆటంకం లేకుండా కొనసాగుతున్న గిరిప్రదక్షిణ 21వ సారి



చేరుకోవడం గ్రామ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది. ఇది కేవలం ఒక కార్యక్రమం కాదు, తరతరాలుగా వస్తున్న నమ్మకానికి నిదర్శనమని గ్రామ పెద్దలు కొనియాడారు.ప్రదక్షిణ అనంతరం సోమనపెల్లి గ్రామానికి చెందిన దాత శ్రీ తిపర్తి పాపిరెడ్డి భక్తులందరికీ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది మంది భక్తులు, పేదలు అన్నప్రసాదాన్ని స్వీకరించి ఆశీర్వాదాలు అందుకున్నారు.

# ధాన్యం తరలింపు జాప్యంపై తహసీల్దార్ శ్యామ్ ఆగ్రహం



వాస్తవం : దూల్మిట్ట

మండలంలోని దూల్మిట్ట,లింగాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం తహసీల్దార్ శ్యామ్,ఆర్ఐ రవీందర్, జీపీఓ కృష్ణతో కలిసి సందర్శించారు.కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధాన్యం కుప్పలు పోసి ఉండడాన్ని పరిశీలించి తహసీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంట వేసిన వరి ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. టార్పాలిన్లు కప్పి ఉంచినప్పటికీ అకాల వర్షాలు పడితే ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.లారీల కొరత, తరలింపులో జాప్యం వల్ల ధాన్యం కేంద్రాల్లోనే నిలిచిపోతోందని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.కాంట వేసిన ధాన్యం తరలింపులో వేగం పెంచి రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఎమ్మార్వో శ్యామ్ సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు, సిబ్బందితో మాట్లాడి కొనుగోలు ప్రక్రియలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# ఆకస్మిక మరణం కుటుంబానికి తీరని లోటు



## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శ

వాస్తవం : చేర్యాల

చేర్యాల మండలం పెద్ద రాజుపేట గ్రామానికి చెందిన ప్రముఖ అడ్వకేట్ ఆంకని సురేందర్ బావమరిది మరాఠీ కిషన్ గుండెపోటుతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న వెంటనే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం పెద్ద రాజుపేట గ్రామానికి చేరుకుని మృతుని కుటుంబాన్ని పరామర్శించారు.మరాఠీ కిషన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆకస్మిక మరణం కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు.



# దొంగ అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

వాస్తవం : కోనరావుపేట

వరుస దేవాలయ దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడు అరెస్ట్...రిమాండ్‌కు తరలించినట్లు చందుర్తి సిఐ కట్ల రవీందర్ తెలిపారు.నిందుతుని వద్ద బంగారు పుస్తెలు,వెండి కళ్ళు, నగదు రూ.2,000, కార్ జాకి, స్పీకర్లు స్వాధీనం చేసినట్లు ప్రకటించారు.నిందితునిపై చందుర్తి సర్కిల్ పరిధిలో ఏడు కేసులు నమోదైనట్లు తెలిపారు.సిఐ కట్ల రవీందర్ వివరిస్తూ...కోనరావుపేట మండలం పల్లిమక్తి గ్రామానికి చెందిన మోకినపల్లి బాబు(36) అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి సులభమార్గంలో డబ్బులు సంపాదించాలనుకొని నిర్ణయించుకొని సుద్దాల ఎల్లమ్మ దేవాలయంలో, కొలనూరు ఎల్లమ్మ దేవాలయంలో, నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయంలో, కొండాపూర్ పెద్దమ్మ దేవాలయంలో, భూక్యారెడ్డి తండా జగదాంబ దేవాలయంలో, రామన్నపేట దాసాంజనేయ దేవాలయంలో, రుద్రంగి మండలం మడేలయ్య దేవాలయలలో దొంగతనాలకి పాల్పడి జల్సాలు చేసి మిగిలిన దొంగిలించిన సొత్తును వేములవాడలో విక్రయించేందుకు వెళ్తుండగా బుధవారం పల్లిమక్త




గ్రామ శివారులో పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీస్ వారిని చూసి పారిపోతుండగా మోకినపల్లి బాబు ని అదుపులోకి తీసుకొని సుద్దాల ఎల్లమ్మ దేవాలయంలో దొంగలించిన రెండు స్పీకర్లు, ఒక కార్ జాకీ, బంగారు పుస్తెలు, నగదు రూ.2,000, నిజామాబాద్ పెద్దమ్మ దేవాలయంలో దొంగలించిన వెండి కళ్ళు స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. నిందుతున్ని పట్టుకోవడంలో కృషి చేసిన కొనరావుపేట ఎస్ఐ కె ప్రశాంత్ రెడ్డి, పోలీస్ కానిస్టేబుళ్లు విశాల్, జగన్, నాగరాజు లను సిఐ అభినందించారు.

# సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధికి బాటలు వేయాలి

### సమావేశంలో ఎంపీడీవో ఈదయ్య

### ఈ ప్రత్యేక సమావేశం

### సభకు హాజరైన ఎమ్మార్వో, శ్రీనివాస్

వాస్తవం : చర్ల

మండలంలోని ప్రజా ప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు, సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధికి బాటలు వేయలని ఎంపీడీవో ఈదయ్య సూచించారు.గ్రామీణాభివృద్ధి శాఖ డిఆర్ డి ఓ ఆదేశాల మేరకు, మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ ) ఈదయ్య ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులతో మండల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉపాధి హామీ పనులు, పారిశుధ్యం, మరియు గ్రామ పంచాయతీ అభివృద్ధిపై సమీక్షించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఈదయ్య మాట్లాడుతూప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని ఎంపీడీవో సూచించారు.ఈ సమావేశంలో ముఖ్య అంశాలు :1. బల్క్ వేస్ట్ మేనేజ్మెంట్ 2. జా





తీయ కుటుంబ ప్రయోజన పథకం 3. ఈజీఎస్ లేబర్ మొబిలైజేషన్ 4. వనమహోత్సవంలో మొక్కల పెంచడం 5. ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాల గురించి చర్చించడం జరిగింది. ఇట్టి ప్రత్యేక సమావేశానికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఈజీఎస్ సిబ్బంది హాజరైనారు.

# డాగ్ స్క్వాడ్‌తో ప్రత్యేక తనిఖీలు

### రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై కృష్ణ కుమార్, పోలీసులు సిబ్బంది

వాస్తవం : రామగుండం రూరల్

రామగుండంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై కృష్ణ కుమార్, పోలీస్ సిబ్బంది.పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం రామగుండం పట్టణంలోని మజీద్ టర్నింగ్ చౌరస్తా ప్రధాన కూడ.వద్ద శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణలో భాగంగా రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. కృష్ణకుమార్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది,డాగ్ స్క్వాడ్ బృందం కలిసి ప్రత్యేక ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. కృష్ణకుమార్ మాట్లాడుతూ ఈ తనిఖీలు రామగుండం మజీద్ టర్నింగ్ ప్రాంతం, స్మోకింగ్ జోన్లు,పాన్ షాపులు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో చేపట్టడం జరుగుతుందని,.అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను పరిశీలించడంతో పాటు అక్కడి పరిస్థితులను పోలీసులు తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై కృష్ణ కుమార్, వారి పోలీస్ సిబ్బందితో కలిసి స్థానిక ప్రజలతో మాట్లాడి ఈ చెకింగ్ నిర్వహించడానికి గల కారణాలనువివరించారు.ప్రజల భద్రత కోసం, నేరాలను ముందుగానే అరి



కట్టేందుకు ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తున్నామని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా,ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అలాగే యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. కృష్ణ కుమార్ ప్రజలను కోరారు.రామగుండం ప్రాంతంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు, నేరాలకు అవకాశం లేకుండా చేయడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. కృష్ణకుమార్ సీఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. కృష్ణ కుమార్,అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకట్,నార్కోటిక్ టీం,డాగ్ స్క్వాడ్ సిబ్బంది.స్థానికపోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు తనిఖీలు



### కిరాణా, పాన్ షాప్‌లు, బస్టాండ్ ప్రాంతాలలో నార్కోటిక్ జాగిలాలతో తనిఖీలు

### మత్తు పదార్థాల విక్రయాలు రవాణాపై కఠిన చర్యలు తప్పవు

వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలో కిరాణా, పాన్ షాప్ లు, బస్టాండ్ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను అరికట్టేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు బుధవారం పోలీసు అధికారులు నార్కోటిక్ డాగ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, బ్యాగులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసులు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని, గంజాయి, లేదా ఇతర మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ప్రజల సహకారంతోనే మత్తు పదార్థాల నిర్మూలన, భద్రతా చర్యలు మరింత సమర్థవంతంగా కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు.

# సెస్ ఎన్‌పిడిసిఎల్ విలీనం




### అవినీతికి చెక్

### భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షులు బియ్యంకార్ శ్రీనివాస్

వాస్తవం : సిరిసిల్ల

సిరిసిల్ల సెస్ నుండి పూర్తిస్థాయిలో ఎన్ పి డి సి ఎల్ విలీనంలోకి వచ్చిందని, అవినీతి అక్రమాలకు చెక్ పడనుందని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు బియ్యంకార్ శ్రీనివాస్ అన్నారు. గతంలో ట్రాన్స్ ఫార్మర్ లు వేయాలన్నా, పోల్స్ వేయాలన్న పెద్ద మొత్తంలో చెల్లించే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు నామమాత్రంగానే చెల్లిస్తే ట్రాన్స్ ఫార్మర్ లు, కరెంట్ ఫోల్లు వేయడం జరుగుతుందని, అవినీతి అక్రమాలకు తావివ్వకుండా అధికారులు ఇప్పటినుండి మరిన్ని సేవలు అందిస్తారని అన్నారు.సెస్‌ని ఎన్ పి డిసిఎల్‌ని విలీనం చేయించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు కుసుమ గణేష్, చిప్ప దేవదాస్, మడికొండ శ్రీనివాస్, వేముల పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# లింగాపురంలో తొలి దశ జనగణన ప్రారంభం

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలకు రూపకల్పన
## దేశ అభివృద్ధికి కీలకమైన ప్రక్రియ
## సంక్షేమ పథకాల అమలు
## మౌలిక వసతుల అభివృద్ధి
## ఎన్యూమరేటర్ శ్రీ లక్ష్మీ వివరణ





వాస్తవం : చర్ల

గ్రామాల్లో జనగణన--2027 తొలి దశ (సెన్సస్--2027) కార్యక్రమాన్ని "ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన" (హౌస్ లిస్టింగ్ ఄ హౌసింగ్ సెన్సస్ ) కార్యక్రమం ఈనెల 11 నుండి ప్రారంభమై జూన్ 9 వరకు జరుగుతుందని. ఇందు లో భాగంగా ఇండ్ల గుర్తింపు, గృహాలకు క్రమ సంఖ్యలు కేటాయింపు, డోర్ నంబరింగ్, ఎన్యూమరేషన్ కార్యక్రమాలు జరుగుతాయని ఎన్యూమరేటర్ శ్రీ లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించబడే జనగణన కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్లకు సరైన, పూర్తి వివరాలను తప్పనిసరిగా అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సర్వే ఆధారంగానే భవిష్యత్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల రూపకల్పన, మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ఆరోగ్య సేవలు, విద్యా సదుపాయాలు, ఇతర సంక్షేమ కార్యక్రమాల అమలు జరుగుతాయని తెలిపారు. అలాగే జనగణన కార్యక్రమం దేశ అభివృద్ధికి కీలకమైన ప్రక్రియ అని, ప్రతి కుటుంబం బాధ్యతగా సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ నాగరాజు పాల్గొన్నారు.

# రైతుల పేరుతో బీఆర్ఎస్ డ్రామాలు చేస్తోంది

## కాంగ్రెస్ నాయకులు శీలం వెంకటేష్



వాస్తవం : జైపూర్

రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంటే, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జైపూర్ మండల చెందిన కాంగ్రెస్ పార్టీసీనియర్ నాయకులు , మాల సంఘం నియోజకవర్గ ఇంచార్జి శీలం వెంకటేష్ మాజీ సర్పంచ్ పందుగ రాజన్న లు మండిపడ్డారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు కేంద్రాల వద్ద బీఆర్ఎస్ నాయకులు కేవలం ప్రచారం కోసమే వంటా-వార్పులు, ధర్నాలు చేస్తూ డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. వాస్తవానికి ఏ రైతు కూడా ఇబ్బందులు పడటం లేదని స్పష్టం చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి పార్లమెంట్ సభ్యుడు వంశీకృష్ణ నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని కొనియాడారు. వడ్ల కొనుగోలు ఆలస్యమవుతున్న విషయాన్ని ఎంపీ వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లగానే, ఆయన వెంటనే స్పందించి రోడ్డుపైనే తన కారు ఆపి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించారని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వడ్ల కొనుగోలు కేంద్రాల్లో కమీషన్ల కోసమే పనులు జరిగేవని, లారీల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని ఆరోపించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రతి అధికారిని, పోలీస్ యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ అవసరమైన లారీలను ఏర్పాటు చేసి కొనుగోళ్లను వేగవంతం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంపై, మంత్రి మరియు ఎంపీపై అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్ నాయకులు తమ వైఖరిని మార్చుకోవాలని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని శీలం వెంకటేష్ హెచ్చరించారు.

# ఆయిల్ పామ్ పంటతో రైతుకు రెట్టింపు ఆదాయం

## కుక్కల గూడూరు సర్పంచ్ మేడం దేవమ్మ బాపు



వాస్తవం : రామగుండం రూరల్

ఆయిల్ పామ్ మొదటి పంట కోతను వాటి లాభాలు వివరించిన-ఏవో బండి ప్రమోద్ కుమార్ పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామంలో 2022-23 సంవత్సరంలో పామాయిల్ నాటి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకుని మొదటి పంట కాపు వచ్చిన ఆయిల్ పామ్ తోట గెలలను రైతు బొడ్డు మొగిలి వ్యవసాయ క్షేత్రంలో ఈ మొదటి పంట కోత కోయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మన పాలకుర్తి రైతు సోదరులు కూడాప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ పంట వైపు ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేసుకోవాలని సూచన చేశారు. ఒక ఎకరం వరి సాగు చేసే నీటితో 3-4 ఎకరాల ఆయిల్ పామ్ సాగును చేపట్టవచ్చనీ దీనికి ప్రభుత్వం గరిష్ట రాయితీ కూడా అందిస్తుందని, దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం అందించే ఏకైక పంట ఆయిల్ ఫామ్ పంట అని డిమాండ్ ఉన్న ఆయిల్ ఫామ్ పంట వైపు రైతులు అడుగు వేయాలని మండల వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం కల గూడూరులో తొలి పంట కోత, రైతుల ఆనందోత్సవం తొలిపంట కోతను చేపట్టిన రైతును గ్రామ సర్పంచ్ మేడం దేవమ్మ- బాపు, ఉప సర్పంచ్ పోతరాజుల సంతోష్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుక్కల గూడూరు సర్పంచ్ మేడం దేవమ్మ-బాపు,ఉప సర్పంచ్ పోతరాజుల సంతోష్ ,పాలకుర్తి అగ్రికల్చర్ ఏవో బండి.ప్రమోద్ కుమార్, ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ ఆఫీసర్ టి. ప్రశాంత్, రైతులు తదితరులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు రేపాక రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వోకు వినతి పత్రం సమర్పించారు. వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలు, ఆలస్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా తరుగు పేరుతో రైస్ మిల్లర్లు పెద్ద ఎత్తున దోపిడీకి పాల్పడుతూ రైతులను నష్టపరుస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని, రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఎమ్మార్వోను కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు దాసరి గణేష్, కృష్ణ హరి, మల్లారపు మహేష్, రంజిత్, సంజీవరెడ్డి,యాదగిరి,కిరణ్ నాయక్,తిరుపతి, ప్రకాశ్, సురేష్ నాయక్ తదితర కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# జైపూర్ మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ గారికి ఘన సన్మానం



వాస్తవం : జైపూర్

తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు జైపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన టేకుమట్ల గ్రామానికి చెందిన శ్రీ పాత ప్రశాంత్ ను జైపూర్ హెడ్ క్వార్టర్‌లో మర్యాదపూర్వకంగా శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్, వార్డు సభ్యులు గోదారి లక్ష్మీనారాయణ, గోనే అశోక్, అరుకుటి శ్రీశైలం, మాజీ వైస్ ఎంపీపీ నడిపెల్లి సత్యనారాయణ రావు, మాజీ ఎంపీటీసీ మారుతి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ భాస్కర్ల రాజన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ల రాజయ్య, నామని నారాయణ, జి. రామచందర్, సంబోదు మధుకర్, గోనే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేర్చాలని పిలుపునిచ్చారు. నూతన వైస్ ప్రెసిడెంట్ పాత ప్రశాంత్ రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవలో ముందుండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# మండే ఎండల వేళ అప్రమత్తం

## ఎస్.టి.పి.పి.లో మాక్ డ్రిల్ నిర్వాహన



వాస్తవం : జైపూర్

సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎస్.టి.పి.పి.)లో మంగళ వారం ఫైర్ అండ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించారు. డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ ఆదేశాల మేరకు ఈ డ్రిల్ చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ వై. గంగాధర్ రెడ్డి, చెన్నూరు డివిజన్ ఫైర్ స్టేషన్ ఆఫీసర్ శ్రీ ఎస్. మురళీమోహన్ రెడ్డి హాజరయ్యారు. వీరికి జీఎం (పీసీఎస్ ఢ ఓ అండ్ ఎం) శ్రీ ఎం. మదన్‌మోహన్ స్వాగతం పలికారు. ప్లాంట్‌లోని ఎల్‌డీఓ, హెచ్‌ఎఫ్ఓ స్టోరేజ్ ట్యాంకర్ల వద్ద అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎలా స్పందించాలో, క్షతగాత్రులను ఎలా రక్షించాలో ఫైర్ అండ్ సేఫ్టీ బృందం ప్రత్యక్షంగా ప్రదర్శించింది. అధికారుల సూచనలు: గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం తీవ్ర ఎండలు నమోదవుతున్న నేపథ్యంలో చిన్న పొరపాటు కూడా పెద్ద అగ్ని ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు. కార్మికులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.జీఎం శ్రీ మదన్ మోహన్ మాట్లాడుతూ, ఫైర్ అండ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ పనితీరు అద్భుతంగా ఉందని, ప్రతి కార్మికుడు రక్షణ పరికరాలు ధరించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం కే. సూర్య నారాయణ రాజు, పవర్ మెక్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్, డీజీఎంలు సంతోష్ కుమార్, జనగామ శ్రీనివాస్, శ్రీ రాజేష్, సేఫ్టీ ఆఫీసర్లు పులి సురేష్, శ్రీ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# 15 కేవీ ట్రాన్స్ ఫార్మర్‌లో తలెత్తిన సమస్య



## పరిష్కరించిన రాజాపూర్ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య

వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రాజాపూర్ గ్రామంలో మంగళవారం రాత్రి 15 కేవీ ట్రాన్స్ ఫార్మర్ లో ఓవర్ లోడ్ కారణంగా సమస్య తలెత్తి కరెంట్ నిలిచిపోయింది.దీంతో వెంటనే స్పందించిన సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య డీ.ఈ, ఏ.ఈతో మాట్లాడి కరెంట్ ను పునరుద్ధరించారు.అంతేకాకుండా గ్రామస్తులు ఇబ్బందులు పడకుండా శాశ్వత పరిష్కారం కోసం నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని వారిని కోరారు.దీంతో బుధవారం సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య ఆధ్వర్యంలో విద్యుత్ అధికారులు నూతన 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ మహేందర్ రెడ్డి,లైన్మెన్ రమేష్ జె ఎల్ ఎం అంజి.వార్డు సభ్యులు పుల్లెల సుజాత, శశికుమార్ పాల్గొన్నారు.

# జోగిపేట లోమెడికల్ దుకాణాల బంద్ విజయవంతం




వాస్తవం : అందోల్

ఆన్లైన్ ద్వారా మందుల విక్రయాలను నిలిపివేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన బంద్ జోగిపేటలో విజయవంతం అయిందని జోగిపేట కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నాయకులు ఎదిరేరమేష్ గుప్తా అన్నారు. బుధవారం నాడు దేశవ్యాప్తంగా తలపెట్టిన ఒక్కరోజు బందు విజయవంతం అయిందని పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆన్లైన్ ద్వారా మందుల విక్రయాలు కార్పొరేట్ కంపెనీల అధిక డిస్కౌంట్ ల వల్ల తమ వ్యాపారాలు నష్టపోతున్నామని తెలిపారు. దీనిలో భాగంగా ఒకరోజు దేశవ్యాప్తంగా బంద్కు పిలుపునివ్వడం జరిగిందని ఈ బందులో దాదాపు జిల్లా వ్యాప్తంగా వందల మందుల దుకాణదారులు పాల్గొన్నా రన్నారు. అని ఇకనైనా తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ఫార్మసీ విధానం కార్పొరేట్ కంపెనీల డిస్కౌంట్ ఇవ్వకుండా నిరోధించాలన్నారు. స్థానికంగా ఉంటూ లక్షల రూపాయలు పెట్టుబడులు దుకాణాలు పెట్టిన తమకు లక్షల్లో నష్టాలు వస్తున్నాయన్నారు. అంతేకాకుండా అధిక డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాన్యమైన మందులు ప్రజలకు దక్కడం లేదని అలాగే ఆన్లైన్ ద్వారా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల విక్రయాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తు . ఒకరోజు బందుకు సహకరించిన ప్రజలకు, రోగులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ నాయకులు ఎదురె రమేష్,రాచకొండ సాయిబాబా,గుండాశీను,జోగిపేట దుకాణ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్య కొనుగోలుల్లో జాప్యం చేయొద్దు



వాస్తవం : చందుర్తి

భారతీయ జనతా పార్టీ చందుర్తి మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ ఆధ్వర్యంలో వడ్లకొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని ఎటువంటి షరతులు లేకుండా వెంటనే కొనుగోలు చేయాలని బుధవారం తహశీల్దార్ కి వినతిపత్రం సమర్పించారు.రైతుల ధాన్యాన్ని కాంటాలు వేసి వెంటనే తరలించకపోతే భారతీయ జనతా పార్టీ పక్షాన రైతులకు అండగా పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పత్తిపాక శ్రీనివాస్, చింతకుంట గంగాధర్, ఎగుమంటి శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మట్కం మల్లేశం, కుసుంబ లింగా రావు, బూత్ అధ్యక్షులు తోట శంకర్, పెరుక రంజిత్, సిరికొండ తిరుపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రత్నాపూర్‌లో హౌసింగ్ డీ.ఈ పర్యటన గృహాల తనిఖీ



వాస్తవం : రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో బుధవారం రామగుండం,మంథని ఏరియా హౌసింగ్ డి.ఈ గులాం దస్తగిర్ పర్యటించారు. గ్రామములో నిర్మితమవుతున్న పలు గృహాలను పరిశీలించారు ఇందిరమ్మ గృహాల నిర్మాణం తెలంగాణ అవతరణ దినోత్సవం మైన జూన్ రెండవ తేదీలోగా పూర్తి చేయాలని కోరారు. మొదటి విడత రూ.లక్ష, రెండో విడత రూ.లక్ష, మూడో విడత రూ. 1.40 లక్షలు, నాలుగో విడత రూ. లక్ష, ఈజీఎస్ కింద రూ.60 వేలు పేమెంట్ పడుతుందని ఆయన తెలిపారు. ప్రతి లబ్దిదారునికి మొత్తం 5 లక్షలు ప్రభుత్వము ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ మధ్యకాలంలో ప్రభుత్వము కొన్ని మార్పులు చేసి బిల్లు పేమెంట్ చేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా ఇంటి చుట్టూ ప్లాస్టింగ్ చేయడము, రెండు దర్వాజాలు పెట్టడం, చుట్టూ తెల్ల కలర్ వేయడము పూర్తి చేస్తే రూ.1.40 లక్షల పేమెంట్,ఆఖరి బిల్లుగా చేయడం జరుగుతుందని తెలిపారు.రత్నాపూర్ లో 328 గృహాలకు మంజూరు ఇవ్వగా,231 మంది లబ్దిదారులు నిర్మించకపోవడం వలన గృహాల ప్రొసీడింగులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రద్దు చేశారని ఆయన తెలిపారు.97 గృహాలు నిర్మాణము జరుగుతుందని తెలిపారు.ప్రతి లబ్దిదారునికి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారులను సంప్రదించాలని ఆయన కోరారు. ఈయన వెంట స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు,హౌసింగ్ ఏఈ ఎన్.రేఖ,పంచాయతీ సెక్రెటరీ గంగుల సంతోష్,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేసిన ఆది శ్రీనివాస్



వాస్తవం : వేములవాడ

వేములవాడ పరిధిలోని మర్రిపల్లి , కొలనూరులో రైస్ మిల్లులను బుధవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీలు చేశారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ, మిల్లింగ్ సక్రమంగా జరుగుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించారు.రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, మిల్లర్లు నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు.రైస్ మిల్లర్లు ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలని,రైతులను ఇబ్బంది పెట్టినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రైతుల ముంగిట్లో శాస్త్రవేత్తలు

వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలోని మూడపల్లి రైతు వేదికలో బుధవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ సర్పంచ్ చిలుక మల్లీశ్వరి అధ్యక్షతన వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ దుర్గరాజు, వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ సురేష్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్, ఉప సర్పంచ్ రవి, రైతులు పాల్గొన్నారు.తక్కువ యూరియా వాడకం, సాగు ఖర్చులు తగ్గించడం, నేల ఆరోగ్యాన్ని కాపాడడం,పంట మార్పిడి పాటించడం- సుస్థిర ఆదాయాన్ని పొందండి.సాగు నీటి ఆదా చేయండి- భావితరాలకు అందించండి. సేంద్రియ పద్ధతుల పాటించండి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని ఆస్వాదించండి. అవసరం మేరకు రసాయనాలు వినియోగించండి.ప్రకృతిను రక్షించండి.రాబోయే వానకాలం సీజన్ లోవరి సాగు



చేసే రైతులు తప్పనిసరిగా సన్న రకాలు సాగు చేయాలని త ద్వారా ప్రభుత్వం అందించే బోనస్ లబ్ది పొందాలని, ఆయిల్ పామ్ సాగు వైపు మల్లించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి హాజరైన రైతులు సానుకూలంగా స్పందించారు. రైతులు తమ అభిప్రాయాలు, ఆశలు తెలియజేసి, మరింత అభివృద్ధి కోసం సూచనలు కూడా చేశారు.

# దొంగ అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

## సిరిసిల్ల రూరల్ సిఐ నాగేశ్వరరావు

వాస్తవం : సిరిసిల్ల

లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ని బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు సిరిసిల్ల రూరల్ సిఐ నాగేశ్వరరావు ప్రకటించారు. చైతన్య మణికంఠ(21) అనే వ్యక్తి ఒంగోలు జిల్లా పోర్నిపాడు మండలం మ్యాదరమెట్ల ప్రస్తుతం వేములవాడ తేలుకుంట ఇంద్రనగర్ గ్రామం లో ఉంటున్నాడు.చైతన్య మణికంఠ కూలీ పని వచ్చే డబ్బులు తన యొక్క జల్సాలకు సరిపోకపోవడం తో దొంగతనం చేసి డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నాడు.గతంలో కూడా బోయినపల్లి , జమ్మికుంట ఏరియాలలో దేవాలయాల్లో దొంగతనం చేసి పోలీసు వారికి దొరికి జైలు జీవితం కూడా గడిపాడు.అయినా కూడ చైతన్య మణికంఠ లో ఎలాంటి మార్పు రాకుండా మళ్ళీ దొంగతనం చేయాలని నిర్ణయనిచుకొని తన దగ్గరి బంధువులైన బోదాసు యాదగిరి గ్రామం బస్వాపూర్ మండలం కొహెడ, కొమిరె శ్రీను గ్రామం బద్ది పడగ మండలం నంగునూరు, వారితో కలిసి ఒక ముఠాగా ఏర్పడి దొంగతనం చేయాలని నిర్ణయించుకొని 21-01-2026 న మధ్యాహ్నం సమయంలో ముగ్గురు ద్విచక్ర వాహనంపై తంగళ్ళపల్లి గ్రామానికి వచ్చి ఊరిలో ఏదైనా దొంగతనం చేయడానికి రెక్కీ చేయగా, గ్రామంలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం చూసి గుడిలో దొంగతనం చేయాలని ముగ్గురు నిర్ణయించుకుని, మరుసటి రోజున తెల్లవారుజామున ముగ్గురు గుడిపైకి వెళ్లి గుడి పక్కన ఉన్న యాగశాల యొక్క తలుపు తాళం బండరాయితో పగలగొ




ట్టి అందులో ఉన్న పంచలోహ గరుడ వాహనాన్ని తీసుకొని బైకుపై వెళ్ళినారు.ఆలయ పూజారి తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా తంగళ్ళపల్లి ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా మంగళవారం ఎస్ఐ ఉపేంద్ర చారి తన సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా, చైతన్య మణికంఠ ద్విచక్ర వాహనంపై పని నిమిత్తం సిద్దిపేటకు వెళ్తుండగా పాత నేరస్థుడు కావడంతో అనుమానం వచ్చి విచారించగా, తాను మరో ఇద్దరితో కలసి దొంగతనం చేసినట్టుగా ఒప్పుకున్నాడు. చైతన్య మణికంఠ ద్విచక్ర వాహనం సీజ్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని, పరారీలో ఉన్న మిగితా ఇద్దరు నిందుతులను త్వరలో పట్టుకుంటమని రిమాండ్ చేస్తామని సి.ఐ తెలిపారు.నిందుతున్ని పట్టుకోవడం లో కృషి చేసిన ఎస్ఐ ఉపేంద్ర చారి, హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, కానిస్టేబుల్ సంపత్, శ్రావణ్,నవీన్ లను సిఐ నాగేశ్వరరావు అభినందించారు.

# అధికారుల వృథా.. ప్రజలకు వ్యధ

## మరోవైపు విపక్షాల పాదయాత్రలు.. ప్రజల తాగునీటి గోసలు

వాస్తవం : రాజేంద్రనగర్

జలమండలి అధికారుల నిర్లక్ష్యంతో అవుతున్న తాగునీటి వృధా ప్రజల పాలిట వ్యధగా మారుతుంది. మండే కాలంగా మారిన ఎండాకాలంలో తాగునీటి గోసలు వర్ణనాతీతం. తాగునీరు సక్రమంగా అందక చాలా ప్రాంతాలలో ప్రజలు హరిగోస పడుతున్నారు. ఇలాంటి పరిస్థితులలో జలమండలి పంప్ హౌస్ నుండి త్రాగునీరు వృధాగా పోవడం అధికారుల మొద్దు నిద్రకు నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. బుధవారం మైలార్దేవ్పల్లి దుర్గానగర్ చౌరస్తా వద్దగల జలమండలి పంప్ హౌస్ కార్యాలయంలోని పంపింగ్ రూమ్ నుండి నీరు వృధాగా రోడ్డుపై ప్రవహిస్తున్న దృశ్యాలు కనిపించాయి. కొన్ని వేల లీటర్ల నీరు వృధాగా మైలార్దేవ్పల్లి పోలీస్ పెట్రోల్ పంప్ వద్ద ఉన్న మ్యాన్ హోల్ లో కలుస్తుంది. కేవలం నిర్లక్ష్యం కారణంగా తాగు నీటిని వృధా చేయడం ఎంతవరకు సబబని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఒకవైపు విపక్షాలు తాగునీటిపై ప్రభుత్వ తీరును ఎండగడుతూ పాదయాత్రలు, వాక్ ఫర్ వా



టర్ కార్యక్రమాలు, ధర్నాలు చేపడుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో ప్రతి నీటి బొట్టు ను కాపాడాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం విమర్శలకు తావిస్తోంది. ఈ నిర్లక్ష్యం ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా ఉందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి వృధాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గర్భిణీ, రోగుల ఆరోగ్య పరిస్థితి విషమిస్తే ఎవరిది బాధ్యత?





వాస్తవం : గోదావరిఖని

బుషిపాక సంతోష్ మహారాజ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు, ఓపీ పేషెంట్లకు ఫ్యాన్లు లేక .సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు పేషెంట్లు ఉక్కపోతతో అల్లాడిపోవడం చాలా బాధాకరం, మండుతున్న ఎండలతో ఆసుపత్రి ప్రాంగణం ఉక్కపోతగా మారింది. గంటల తరబడి వేచి ఉండాల్సి రావడంతో గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలు అస్వస్థతకు గురవుతున్నారు.రోగుల కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, “ఆసుపత్రిలో సరిపడా ఫ్యాన్లు లేకపోవడంతో ఊపిరి ఆడడం లేదు. ముఖ్యంగా గర్భిణీ మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఫ్యాన్లు, తాగునీటి సౌకర్యం కల్పించాలి” అని కోరుతున్నారు.రామగుండం అభివృద్ధి ప్రదాత , రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ రాగూర్ మక్కన్ సింగ్ గారు వెంటనే స్పందించి సమస్య త్వరగా పరిష్కారం చేయాలని, టేబుల్ ఫ్యాన్లు లేదా ఎయిర్ కూలర్లు అమర్చాలెల అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరుకుంటూ...ప్రజలు ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలని ఉన్నత అధికారులకు విన్నవిస్తు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపెల్లి జిల్లా పక్షాన విజ్ఞప్తి చేస్తున్నారు.

# వెల్జీ పూర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం



వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలం వెల్జీపూర్ గ్రామంలో బుధవారం రోజున కాత్యాయని హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే మన ప్రధాన లక్ష్యం కంటి చూపు సమస్యతో బాధపడుతున్న పేద ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి వైద్య శిబిరాలు గ్రామంలో మరిన్ని నిర్వహిస్తాం అని తెలిపారు.ఈ శిబిరంలో గ్రామ ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేశారు. శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించి ఉన్నత వైద్యానికి సిఫార్సు చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంకణాల శ్రావణి నరేష్ రెడ్డి "మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం" వార్డు సభ్యులు బొజ్జ శ్రీనివాస్, సంగెపు వేణు, ముత్తవ్వ, దేశెట్టి కవిత బాబు చందర్, బొల్లారం ప్రసన్న కుమార్ వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్తాపూర్‌లో కిడ్నాప్‌కు గురైన యువతి సేఫ్




వాస్తవం : రాజేంద్రనగర్
రాజేంద్రనగర్ అత్తాపూర్ లో కలకలం రేపిన కిడ్నాప్ ఉదంతం సుఖాంతం అయ్యింది. కిడ్నాప్ ముందు యువతి అత్తాపూర్ లోని జొయ్ ఆసుపత్రి పక్కనే ఉన్న రత్నదీప్ సూపర్ మార్కెట్ కు వెళ్లి కొన్ని వస్తువులను కొనుగోలు చేసింది. ఈ నేపథ్యంలో ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఆధారాలతో ఎట్టకేలకు యువతిని పోలీసులు ట్రేస్ చేశారు. ఫోన్ నెంబర్ ఆధారంగా యువతిని గుర్తించిన పోలీసులు మలక్‌పేట్‌లోని తన ఇంట్లోనే సేఫ్‌గా ఉన్నట్లు తెలిపారు. అత్తాపూర్ జోయ్ ఆస్పత్రి వద్ద అర్ధరాత్రి ఓ యువతిని కొందరు వ్యక్తులు థార్ కార్‌లో వచ్చి అందరూ చూస్తుండగానే బలవంతంగా కిడ్నాప్ చేశారు. విషయం తెలిసిన వెంటనే అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగారు. యువతిని కిడ్నాప్ చేసిన కారును ఛేజ్ చేశారు. అయితే కిడ్నాపర్లు పోలీసులకు చిక్కకుండా పారిపోయారు. కార్‌కు నంబర్ ప్లేట్ లేకపోవడంతో వివరాలు సేకరించడం పోలీసులకు కష్టంగా మారింది. సీసీ కెమెరాలను జల్లెడ పడుతున్న పోలీసులు పూర్తి వివరాలను సేకరించేందుకు విచారణ చేపట్టారు. రాజేంద్రనగర్ డిసిపి కార్యాలయంలో పోలీసులు ఈ ఘటనపై యువతి స్టేట్మెంట్ తీసుకోనున్నట్లు సమాచారం.

# ప్రజా సమస్యలపై వాస్తవం అండగా ఉంటుంది



వాస్తవం : ఎల్లారెడ్డిపేట
ఎల్లారెడ్డిపేట మండల సమస్యలు వాస్తవం దృష్టికి తీసుకు వచ్చినట్లయితే తప్పకుండా ప్రభుత్వాన్ని నిలదీస్తామని సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని వాస్తవం ఎల్లారెడ్డిపేట రాజన్న సిరిసిల్ల జిల్లా జర్నలిస్టుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మిరియాలు కారుశ్రీనివాస్. అన్నారు. జాతీయ అధ్యక్షులు మాసాని కృష్ణారెడ్డి నాయకత్వాన జె ఎస్ ఎస్ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ప్రజా సమస్యలపై అండగా ఉంటుందని. మిరియాల కార్ శ్రీనివాస్ అన్నారు. నీ సమస్యలు మా పరిష్కారానికి మార్గం రాజన్న సిరిసిల్ల జిల్లా సమస్యలు కబ్జాలు వార్త విలేకరులమంటూ బెదిరింపులకు దిగిన పత్రిక పేరుమీద ఎవరిని బెదిరించిన వాస్తవం జిల్లా జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులకు తెలియజేసినచో తప్పకుండా చట్టపరంగా చట్టం తోడుతో ఉంటామని వాస్తవం విలేకరు ఎల్లారెడ్డిపేట మిరియాల కార్ కార్ శ్రీనివాస్ తెలియజేశారు. 7997846096 వార్త సమాచారం సమస్యలు వాట్సాప్ కాల్ చేయగలరు.




# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.అనిత




వాస్తవం : జైపూర్
గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ నియంత్రణ లింగ ఎంపిక నిషేధ చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సలహా కమిటీ సమావేశానికి హాజరై జిల్లాలో పని చేస్తున్న స్కానింగ్ కేంద్రాలు, స్త్రీ వైద్య నిపుణుల దగ్గర ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో ఉన్న స్కానింగ్ మిషన్ల ద్వారా అందిస్తున్న వైద్య సేవల పైన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, అడగడం చట్టరీత్యా నేరమని తెలిపారు. భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ఇందులో భాగంగా గర్భిణీల పర్యవేక్షణ, అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల పర్యవేక్షణ, తనిఖీలు, రికార్డులు, సి సెక్షన్ ఆడిట్, తల్లులకు మహిళా సంఘాలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ పిసిపి యాంటీ యాక్ట్ పుస్తకము, స్కానింగ్ మిషన్ల వివరాలు ప్రదర్శించాలని, స్కానింగ్ కేంద్రంలో ఎలాంటి ఫోటోలు ఉండరాదని, స్కానింగ్ కు వచ్చే గర్భిణులకు సౌకర్యములు కల్పించాలని, లింగ నిర్ధారణ పైన అవగాహన కార్యక్రమాల గోడ ప్రతులను అతికించాలని, ఆసుపత్రి సర్టిఫికెట్లు, సేవల సంబంధిత రుసుముల వివరాలు గోడపై ప్రదర్శించాలని తెలిపారు. నూతన స్కానింగ్ మెషిన్ కొనడానికి ముందుగానే నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని, పాత మిషన్ తీసివేయాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి అనుమతి తీసుకోవాలని, మూసివేసిన స్కానింగ్ సెంటర్ లో ఉన్న పరికరాలు, యంత్రాలను విక్రయించినట్లయితే కొనుగోలు చేసిన వారి సమాచారం అందించాలని తెలిపారు. జిల్లాలో భ్రూణ హత్యల నివారణకు కమిటీ సభ్యులందరూ సహకారం అందించాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలను సందర్శించి లోపాలు ఉన్న వారికి మెమోలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. అరుణశ్రీ, డా. శ్రీదేవి, డా. సుధాకర్, డా. అభినవ్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డి. పి. ఓ. ప్రశాంతి, సిహెచ్ ఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ హారిక, వైద్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

## గ్రామ పంచాయతీల్లో ఎంపీఓ ఆకస్మిక తనిఖీ



వాస్తవం : జైపూర్
మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) శ్రీపతి బాపురావు బుధవారం మిట్టపల్లి, కంకూర్ గ్రామ పంచాయతీలను ఆకస్మికంగా సందర్శించారు. యాప్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా చేపట్టిన ఈ పర్యటనలో పలు కీలక సూచనలు చేశారు.గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని, ఎక్కడా ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపించకుండా చూడాలని ఎంపీఓ అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేలా తగు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇంటింటి చెత్త సేకరణ సమయంలో ట్రాక్టర్లకు గోనె సంచులు అమర్చి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని, కంపోస్ట్ షెడ్‌లో వర్మీ కంపోస్ట్ ఎరువును తయారు చేయాలని సూచించారు.అదేవిధంగా ఉపాధిహామీ పనులకు కూలీల సంఖ్య పెంచాలని, పనిప్రదేశంలో టెంట్, తాగునీటి సౌకర్యం కల్పించాలని తెలిపారు. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని, వాటిని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి ఉంచాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం, నిర్మాణాలు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. నర్సరీని సందర్శించి, మొక్కలకు ప్రతి రోజూ నీరు అందించాలని తెలిపారు.ఈ పర్యటనలో ఎంపీఓ హౌసింగ్ కాంక్ష, పంచాయతీ కార్యదర్శులు బొడ్డు సాయి, సురేందర్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు

## యశోద ఆస్పత్రిలో చికిత్స పరిస్థితి విషమం.. రోజుకు లక్షల్లో ఖర్చు దాతల సాయం కోసం పేద కుటుంబం ఎదురుచూపు

శంకరపట్నం : వాస్తవం :
నిరుపేద కుటుంబంలో పుట్టి కష్టపడి కుటుంబాన్ని పోషించుకుంటున్న ఓ యువకుడిపై విధి కన్నెర్రజేసింది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ప్రస్తుతం వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు. చికిత్స ఖర్చులు లక్షల్లో పెరుగుతుండగా, ఆ కుటుంబం చేతిలో చిల్లిగవ్వ లేక దాతల సహాయం కోసం వేడుకుంటోంది. వివరాల్లోకి వెళితే..కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన సామల శ్రీనివాస్ (భార్య సుప్రియ) ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వీరికి ఐదేళ్ల కుమార్తె, 9 నెలల కుమారుడు ఉన్నారు. ఈ నెల 13న విధులు ముగించుకుని రాత్రి బైక్‌పై ఇంటికి వస్తున్న సమయంలో శంకరపట్నం మండలం ఎరడపల్లి -- తాడికల్ మార్గంలో రోడ్డుపై ఆరబోసిన ధాన్యం కుప్పలు కనిపించక బైక్ అదుపు తప్పి పడిపోయాడు. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు వెంటనే స్పందించి అంబులెన్స్‌లో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స అందించినప్పటికీ మరుసటి రోజు పరిస్థితి మరింత విషమించడంతో హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు చిన్న మెదడుకు సంబంధించిన నరాలు దెబ్బతిన్నాయని, పరిస్థితి అత్యంత సీరియస్‌గా ఉందని తెలిపారు. ప్రస్తుతం కదలికలు లేక వెంటిలేటర్‌పై చికిత్స కొనసాగుతోంది.ఈ ఘటనతో శ్రీనివాస్ తల్లిదండ్రులు గౌరవ్వ -- మధునయ్య, భార్య సుప్రియ కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చికిత్సకు రోజురోజుకు ఖర్చు పెరుగుతుండటంతో ఆ కుటుంబం దాతల సహాయం కోసం ఆశగా ఎదురు చూస్తోంది. శ్రీనివాస్ ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడం ద్వారా అతడి ప్రాణాన్ని నిలబెట్టాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.



సాయం అందించాల్సిన ఖాతా వివరాలు:

Name: Porandla Supriya
A/c No. 62324674552
IFSC Code - SBIN0020136
Branch: Jammikunta
PhonePe, Google Pay:
9000747938

# వరి ధాన్యం నిల్వ చేసేందుకు గోదాంలను సిద్ధం చేయాలి

**ధాన్యం తరలించేందుకు వాహనాలు, లోడింగ్, అన్ లోడింగ్ కు హమాలీల సంఖ్యను ఇంకా పెంచాలి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి**

వరి ధాన్యం నిల్వ చేసేందుకు జిల్లాలో అందుబాటులో ఉన్న గోదాంలను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ధాన్యం సేకరణ, గోదాంల వినియోగం, తూకం వేసిన బస్తాల తరలింపు, వాహనాలు, హమాలీల సంఖ్య పెంపు, మిల్లుల్లో ధాన్యం అన్ లోడింగ్, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ వేగవంతం చేయడం, సన్న రకాల సాగుపై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడం, తదితర అంశాలపై బుధవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాల, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, వ్యవసాయ, తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.జిల్లాలో ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా సాగుతుందని, చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని, రైతులకు క్షేత్ర స్థాయిలో భరోసా కల్పించాలని అధికారులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రోజువారీగా సేకరణలో పురోగతి పెంచడంపై దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఉన్న గోదాంలను వినియోగంలోకి తీసుకువచ్చి, ధాన్యం నిల్వ చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.తూకం వేసిన ధాన్యం బస్తాలను వాహనాల ద్వారా తరలించడం, దీని కోసం సరిపడా వాహనాలు సమకూర్చేలా సంబంధిత ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లకు ఆదేశాలు జారీ చేయాలని సూచించారు.హమాలీల సంఖ్యను మరింత పెంచి ధాన్యం లోడింగ్, మిల్లులు, అపరల్ పార్కుల్లో అన్ లోడింగ్ చేయడంలో వేగం పెంచాలని ఆదేశించారు.రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. సన్న రకం వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, వచ్చే సీజన్ లో రైతులు సన్న రకం వరి సాగు చేసేలా సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన, విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. అకాల వర్షాలు పడితే ఇబ్బందులు కలగకుండా టార్పాలిన్ లను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, త్వరితగతిన ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తి చేసేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## అమరుడు పుట్ట నారాయణ విగ్రహ స్థలం కూల్చడం అవివేకం

**వాస్తవం : రామగిరి**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి చెందిన సింగరేణి కార్మికుడు,తెలంగాణ ఉద్యమ అమరుడు పుట్ట నారాయణ జ్ఞాపకార్థం విగ్రహం ఏర్పాటు చేయాలని చేపట్టిన లక్ష్యం గ్రామానికి చెందిన కొందరు వివాదానికి పాల్పడ్డారు. బుధవారం పుట్ట నారాయణ కుటుంబ సభ్యులు,అభిమానులు ఉదయం ముస్త్యాల కమాన్ బోర్డు సమీపంలో విగ్రహ స్థాపన కోసం భూమి పూజ నిర్వహించి పునాదులు త్రవ్వగా, కొద్ది సేపటిలోనే మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు అక్కడికి చేరుకుని ఆ స్థలాన్ని ధ్వంసం చేశారని ఉద్యమకారులు ఆరోపించారు.స్థానికుల వివరాల ప్రకారం, పుట్ట నారాయణ 1978లో తెలంగాణ ఉద్యమం సందర్భంగా గోదావరిఖనిలో జరిగిన పోలీసుల కాల్పుల్లో అమరుడయ్యారు.ఆయన త్యాగాన్ని గుర్తుచేస్తూ విగ్రహం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు,ఉద్యమకారులు నిర్ణయించారు.ఈ మేరకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా,అనంతరం జరిగిన ఘటనతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ,ఒక బీసీ బిడ్డను రాజ్యం కాల్చి చంపినా,అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ కుటుంబాన్ని పట్టించుకోలేదు.ఇప్పుడు ఆయన జ్ఞాపకార్థం విగ్రహం ఏర్పాటు చేయాలనుకుంటే అడ్డుకోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాస్వామ్యవాదులు,విద్యార్థులు,మేధావులు,రచయితలు,ప్రజాసంఘాలు,మీడియా ప్రతినిధులు ఈ అంశంపై స్పందించి అమరుడు పుట్ట నారాయణకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.విగ్రహ స్థాపనను అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చందుర్తిలో టీబీఎక్స్ రే క్యాంపు



### టీబీ నిర్ధారణకు ఎక్స్ రే పరీక్షలు

**వాస్తవం : చందుర్తి**

ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా చందుర్తి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో చందుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం టీబీ ఎక్స్ రే క్యాంపు నిర్వహించారు. టీబీ ముక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా 56 మందికి టీబీ నిర్ధారణకు ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రుర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్ పులి సత్యం గౌడ్, ఉప సర్పంచ్ బత్తుల క్రాంతి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్, డాక్టర్ కృష్ణవేణి, ఆరోగ్య కేంద్రం హెచ్ఇ ఓ ఆంజనేయులు, టీబీ సూపర్ వైజర్ గంగాధర్, ఎక్స్ రే టెక్నీషియన్ బాలు, హెల్త్ అసిస్టెంట్ గంగాధర్, ఏఎన్ఎం రమాదేవి,ఆశా వర్కర్లు గాయత్రి, లత, రేణుక,లక్ష్మి, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భీమేశ్వర స్వామి హుండీ లెక్కింపు

**వాస్తవం : వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయాన్ని బుధవారం ఆలయ అధికారులు లెక్కించారు.గత 44 రోజుల కాలంలో భాగంగా ఈరోజు విప్పిన ఆరు రోజుల హుండీల లెక్కింపులో మొత్తం రూ. 83,09,269 నగదు రూపంలో ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. అదేవిధంగా మిశ్రమ బంగారం 23 గ్రాములు, మిశ్రమ వెండి 3 కిలోల 900 గ్రాములు వచ్చినట్లు తెలిపారు.భక్తులు స్వామివారిపై ఉన్న అపార విశ్వాసంతో పెద్ద ఎత్తున కానుకలు సమర్పిస్తున్నారని ఆలయ అధికారులు పేర్కొన్నారు. వేసవి సెలవులు, ప్రత్యేక పూజలు, శుభదినాల సందర్భంగా ఆలయానికి భక్తుల రద్దీ అధికంగా కొనసాగుతోందని తెలిపారు.ఈ హుండీ లెక్కింపును ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి, కరీంనగర్ ఏసీ కార్యాలయానికి చెందిన రాజమౌళి పర్యవేక్షణలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు శివరామకృష్ణ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## శుభాకాంక్షలు తెలిపిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

**వాస్తవం : జూబ్లీహిల్స్**



ఖైరతాబాద్ డీసీసీ మాజీ అధ్యక్షులు, అంబర్‌పేట్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ రోహిన్ రెడ్డిని వారి జన్మదినం సందర్భంగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ వారిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా వి.నవీన్ యాదవ్ మాట్లాడుతూ రోహిన్ రెడ్డి ఆయురారోగ్యాలతో, ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

